శ్యామల

శ్రీమతి అచంట కొండమ్మగారు

ఏలూరిలో మోహనరావుగారొక ప్రసిద్ధి కెందిన ప్లీడరు. ఆయనకు 18 సంవత్సరముల కుమార్తెయు, 10 సంవత్సరముల కుమారుడును యుండిరి. ఆయన సహధర్మచారిణి కుమారునిగనిన సంవత్సరములోనే మృతినొందెను. తల్లి లేని లోపమురాకుండా అన్నివిధములచేతను తల్లియు దండ్రియు తానేయై ఆవిద్దలను పెంచుకొనుచుండెను. శ్యామల, రామారావు చాలా తెలివిగలిగినపిల్లలు. వారికి చక్కని రూపసంపదయున్నది. శ్యామల మెట్రిక్యులేషన్ పూర్తిచేసిన వెంటనే యఫ్. ఎ. చదువుకు ముద్రానుపంపు నుద్దేశముతో తండ్రియుండెను. ఏలూరునందు మోహనరావు గారి ప్రక్కపీఠిలో సుబసబు నాగభూషణరావు గారికి ఒక పెద్దమేడయుండెను. ఆయనకు పిల్లాజెల్లలు లేరు. ఆయన భూములుగూడ గలవు. ఆయనకు కమలాకర రావను ఒక కుమారుడుండెను. అతడు చాలా చక్కని వాడును, తెలివైనవాడును అయియుండెను. శ్యామల అతనితో ఆటపాటలయందు పాల్గొనుచు మిగుల మైత్రిగా యుండెను. కమలాకరుని తల్లి రాజేశ్వరమ్మ గారు తల్లిలేని బిడ్డలగు శ్యామల రామారావులను తన కొమరునితో సమానముగా ప్రేమించుచుండెను. సాయంత్రపువేళలందు మువ్వురునుచేరి షికారుపోవుచూ, ఎవరికి ఎచ్చటెచ్చట కుతూహలముగా ఉన్న ఆక్కడక్కడ చాయవారు నిల్చుచు కాలమును సంతోషముగా గడుపుచుండిరి. అంతకంతకు జ్ఞానము కలిగిన కొలది కమలాకరుడు శ్యామల సౌందర్యముచూచి ముగ్ధుడగుచూ మాటలచేత తనప్రేమను వ్యక్తీకరించుచుండెను. ఒకనాడు సాయంత్రము శ్యామల తనతండ్రి గారి ఉద్యానవనములో పూలంకోసికొనుచు తనలో కమలాకరునకు "నాహృదయప్రేమ దినదినమునకు వృద్ధి పొందుచున్నది. నాకును ప్రేమ యున్నదిగాని భావము లేమియు మొలకలెత్తుటలేదు. అతనినిచూచిన నీప్రేమ గలుగునుండును గాని ఉద్రేకపూరితమైన పలుకులను విన్నప్పుడుమాత్రము కొంచముకోపమువచ్చుచుండును. జవాబుచెప్పుటకు నాకేమియు నోరాడుటలేదు. ఏమన్నను, ఆతనికి కోపమువచ్చునేమో యనుభయము నాకన్నిటికిని అడ్డమువచ్చుచుండును. యౌవనములో ఉన్న కమలాకరునితో నన్ను మాటలాడవలదనిగాని షికారు పోవలదనిగాని నాతండ్రి ఎన్నడునూ అనలేదు. కమలాకరుని తల్లిదండ్రులును, ఆతనిని మందలించినట్లు తోచదు." ఇట్లు శ్యామల తెలపలోశానసకొనుచుండగా మెట్లవద్ద నెవ్వరోమాటలాడుచున్న సవ్వడివిని అచ్చటికివెళ్ళి చూచుసరికి, కమలాకర, రామారావు లియురుకుచున్ని నుటాడుచుండుటగాన్వించెను. అంత శ్యామల "ఏవిషయమై మాట్లాడుచున్నారు? నాకుకూడ కొంచము చెప్పుడు." అనెను.

కమలా:—నాకు శెలవులు 15 దినములున్నవి. మాతండ్రి నన్ను కాశీలో ఇంజనీరింగు చదువుమని ఎల్లుండి మంచిరోజుగాన నన్ను బయలుదేరమనిచెప్పిరి అని విచారముగా బల్కెను.

శ్యామల:—(కమలాకరుని దగ్గరకువచ్చి) కమలం ఏల ఇంతవిచారము? ఎక్కడవిద్యనేర్చి మంచి ఉన్నతోద్యోగము సంపాదించి ఒకగృహస్థుడై తల్లి తండ్రులను సుఖపెట్టుటగదా నీవంటివారి స్వభావము. ఆదియునుగాక సంతోషముగా మందుటకు మారుగ ఇంతవిచారముగా ఉండుటకు కారణమేమి? అని

571

తమ్ముని వైపు తిరిగి "రామం! నీకు తెలుసునా మన మిత్రుని విచారకారణము?

రామ:—అక్కా! నాకు తెలియదు. అని కమలాకరుని వంకకిరిగి "మిత్రమా' ఏల నీవిట్లు విచారముగా నున్నావో మాకు కొంచము తెల్పరాదా?

కమలా:—(విచారముతో) మిమ్ములనువిడిచి దూరదేశమునకు వెళ్లవలసినచ్చుటయే కారణముగాని వేరే విచారకారణము నాకు మరేమున్నది?

శ్యామల:—కమలాకరా! చెప్పుము. విచారించకుము. ఎల్లకాలము అందరము ఒకచోట ఉండుట తటస్థించునా? నన్నును మాతండ్రి చెన్నపట్టణమునకు పంపదలచినారు. నీవును విద్య చాలించుకొని రమ్మని నేనును విద్య పూర్తిచేసికొచ్చెదను. భగవంతునిదయ బలవదనము తిరిగి కలసికొనగలము.

కమలా:—(తలలో) నేనేవిధముగా నా ప్రేమను సూచించినను ఈమె తనమనస్సును కొంచమైనను నా కవగతమగుట కవకాశ మీయకున్నది. ఆమె తన ప్రేమను ఒకవేళ నాయందు సోదరప్రేమగా మాత్రమే నిల్పివదేమో నాకు తెలియదు.

శ్యామల:—ఏమట్లు పరాకుగానున్నావు? తెల్పుము. అని మాటాడుచున్నప్పుడు ఒకనౌకరుపరుగెంచి కమలాకరునిమాచి "బాబూ మీతండ్రిగారు మిమ్ములను తొందరగా రమ్మనుచున్నారు" అనుమాటలు వినగానే కమలాకరుడు లేచి "మిత్రులారా' నే పోయివచ్చెద"అని పల్కి వెడలిపోయెను.

రామ:—అక్కా! కమలాకరుడు మనలను విడువలేక విడువలేక వెళ్ళినాడుటమా పాపము. మనలనుగూడ మన నాన్నగారు కాశీకిబంపిన ఎంత బాగుండును?

శ్యామల:—(తలలో) "ఈ అమాయకపు తమ్ముని కేమియును తెలియదు" అని అనుకొని ప్రకాశముగా "తమ్ముడా! రమ్ము ప్రొద్దుపోవుచున్నది." అని లోనికి తీసికొనిపోయెను.

౨

కనివారమునాడు ఉదయము నాగభూషణంగారు కుమారునితీసికొని మోహనరావుగారి ఇంటికివచ్చి ఆయన నమస్కరించి "బాబాబ్బాయి కాశీకిపోతాడు మీ ఆశీర్వాదముకోర కిచ్చటికి వచ్చినాడు."

మోహన:—నాయనా! కమలాకరా! నీవు నీస్వధర్మమునుమీరక జాగ్రత్తగా విద్యాపూర్తిగావించుకొని త్వరలో వచ్చినట్లు భగవానుడాదేశ్యదించుగాక నీశరీరమునుమాత్రము అనవసరవ్యసనములకు పాల్పడనీయక ఆరోగ్యముగా నిల్పుకొనుచుండుము.

కమలా:—చిత్తము అనిపల్కి తన మిత్రద్వయముల కరములను తనకరమునబట్టుకొని "నేను వెళ్లివచ్చెదను జ్ఞాపకముంచుకొనుడు" అని గద్గదస్వరముతో పల్కి తిరిగి శ్యామలను ఒకపరి దీనదృష్టిలో గాంచెను. ఆమె తనమిత్రధైర్యవతియైనను తన కనుకొలుకులనుండి రెండు కన్నీటికణములనురాల్చకుండ ఉండలేకపోయెను. అప్పటికే కాలాతిక్రమణమగునున్నదను భయము చే తండ్రిపనులిర్వురు సెలవుగైకొని వెడలి కాలక్కిరి. కమలాకరుడు మాత్రము పోవుచున్నప్పుడు తనదృష్టులను శ్యామల నుండి మరల్చజాలక బలవంతముగ మరల్చుకొని తనలో "శ్యామల నన్నుగాక మరెవరిని వివాహమాడును? చిన్ననాటి స్నేహితుడనగ నన్ను తృణీకరించునా" అని యోచించుచూ వెడలిపోయెను. మరి పదిదినములకు మోహనరావుగారు తనకుమారుని మిత్రుని చెన్నపట్టణమునకు పంపెను. ఆక్కడ బి. యల్. చదువుచున్న కృష్ణారావు అతనిచెల్లెలు పద్మిని, మనశ్యామలకు మిగుల మిత్రులై ఎడబాయకుండ మసలుకొనుచుండిరి.

శ్యామల కృష్ణుని చూచినది మొదలు ఒకవిధమైన ప్రేమానురాగములచే పీడింపబడుచుండెను. కృష్ణారావు

కూడా శ్యామలమయూచినదికెందలు అదేవిధమైన భావములచే ఉద్రేకింపబడుచుండెను. ఇట్లు ఒకపంచ త్వరను గడచినపిమ్మట మువ్వురునుకలసి ఒకరోజున చీచికి షికారుపెదలి సూర్యోదయసరికి కొంచముదూరముగా పీదో సందడగుచుండ పద్మిని దానిని కనుగొనుటకు వెడలెను. అంతే కొంతపేపటికి శ్యామల ప్రియా యువరోయి ఆపి, మిత్రమా! నీసోదరిని ఎవరు వివాహమాడుమనో వారు మిగుల అదృష్టవంతులు సుమా!

కృష్ణ:—ప్రియా ఆపరోయి ఆపివేసితివేల? ప్రియాఅని పిలిపించుకొనుటకు నాకు అర్హతలేదా? నీవు నిజముగా నన్ను ప్రేమించినయెడల మన వివాహ మున కేమి అభ్యంతరము?

శ్యామల:—(తలవంచి) నేనడుగువరకిగాదు నీ సోదరి వివాహమునుగూర్చి,

కృష్ణ:—ఫని పద్మినని వివాహమాడువారి అదృ ష్టముకంటె నిన్ను వివాహమాడువా రెక్కువ అదృష్ట వంతులని నానమ్మకము. ఫలేగాని మీకుటుంబమున నాసోదరికి తగినవరు డెవ్వడైనకొరకిన మనమందరము ఒకచోటనే ఎడబాయకుండా ఉండవచ్చును.

శ్యామల:—నాస్నేహితుడును మిగుల బుద్ధిమంతు డును అగు కనులాకరరావును మనసబు నాగభూషణం గారి కొమారుడు ప్రస్తుతము కాశీలో చదువు చున్నాడు. నీసోదరికి అతడన్నివిధముల తగియున్న వాడు. కృష్ణరావు ఎర్రిదొర జవాబు చెప్పబోవు చుండువంతలో పద్మినివచ్చి "అన్నా చీకటి పడు చున్నది ఇంక్లకుపోదమా" అని పల్కి అందరులేచి గృహోన్ముఖులైరి. కృష్ణునికి తండ్రిలేడు. తల్లిఉన్నది. పిత్రార్జితమైన కొంతవరదుపున్నది. ఇప్పుడాతను నివసిం చుచున్న గృహము చారి స్వంతముదే. అతనితల్లి చాల ఉత్తమురాలు. శ్యామలను మాచినప్పటినుండి తన కొమరునకు ఆమె తగియుండునను సంకల్పము కలిగెను. క్లాసులు మూసివెంటదే శ్యామల తండ్రిగారిపిలుపు ననుసరించి ఈ మిత్రులనిరువురను వదలలేక విచా రించుచు తనయింటికి వెళ్లెను. ఒకరోజు మధ్యాహ్నము తండ్రి కుమార్తె లిరువురు ఒక్కచోటకూర్చుండి లోకాభిరామాయణము మాటాడుకొనుచూ మాటల సందర్భమున శ్యామల, కృష్ణారావు కుటుంబస్థితిని గూర్చియు ఆతనినిగూర్చియు కొంచము తెలియబరచెను. అందుల కాతడు తలనూచుచూ "అమ్మా నీకిష్టముగా యుండి నిన్ను చేసుకొనుటకు ఆతనికి ఆతనితల్లికి ఇష్ట ముగా నున్నయెడల నాఅభ్యంతరముండదు. వాఉద్దే శముమాత్రము నీచిన్ననాటిమిత్రుడను కనులాకరుని కీయదలచినామ. అదిగాక అప్పటి మీవిహారములు, మీఆటలుచూచి నేను మీఇరువురియందును ప్రేమాం కురములు నాటినవని అనుకొంటినిగాని నీప్రేమ సోదర ప్రేమయే యని ఇప్పటివరకు గ్రహింపలేకపోతిని. అయినను మించినదేమి. వీఇష్టానుసారము వారికి జాబు వ్రాసి తెలుసుకొని మీవివాహప్రయత్నము చెయవచ్చు దను. ఆపల్కులువిని శ్యామల తనతండ్రి ఔదార్య బుద్ధికి చాలసంతసించి లోనికి వెడలిపోయెను. మోహన రావుగారును కృష్ణారావువద్దనుండి అంగీకారమైన జవాబునుపొంది తన బంధువర్గమునకు కాశీలో చదువు చున్న కనులాకరునకు శుభలేఖలను వ్రాసెను. అచ్చట కనులాకరుడు ఈజాబును గాంచినతోడనే నిశ్చింత పొంది ముచ్చెమటలు గార్చుచుండెను. చేతనున్న పత్రిక జారి క్రిందబడెను. అంత ఆక్కడనున్న కుర్చీలో జారి పడి శ్యామలనుగూర్చి వాపోవుచూ "అయ్యో! నేనెంత నిర్భాగ్యుడను. నాఆశలన్నియు అడియాస లాయెను. నాశ్యామల ఇట్లుచేయునని లోకులైన అనుమానింపలేదు."అని విచారించుచూ పిచ్చివత్తిన వానివలె ఆటునిటు తిరుగుచూ, దీర్ఘాలోచన తప్పరుదయ్యెను. తిరిగి కొంతసేపటికి "నేనెంత పిచ్చి వాడను. నాఅభిప్రాయమును ఒక్కపారివైన స్పష్ట ముగా దెల్పితినా? నాఅభిప్రాయమును దెల్పుకై ఆమె ప్రేమనుగూడ నాప్రేమవంటిదే అను నమ్మకముతో ఆమెను నిష్కారణపరచిన లాభమేమి? నేను తప్పక

వివాహమునకు వెళ్లకున్న వాస్నేహమునకు భంగం రాక తప్పదు. తప్పక వెళ్లెదను." అని తన పామాను లను సర్దుకొనుచూ లోపలకు పోయెను.

3

పెండ్లిదినము వచ్చెను. మోహనరావుగారు తల్లి లేనిచిన్నదయగు శ్యామల వివాహమునుగూర్చి మిగుల చాతురపడుచూ కన్యా ప్రదాతలకొరకై విచారించు చుండెను. ఇంతలో నాగభూషణరావుగారు తనకుపు రునితోనూడ అక్కడికిరాగా చాలాసంతోషించిన వాడై సంతోషవిచారములు పెనగొన ఆతని రెండు చేతులను తనచేతులతో బట్టుకొని "అయ్యా! తమరు మా శ్యామలను మాకన్న ఎక్కువగా పెంచి పెద్దదానిని చేసిరి. ఈ వివాహమునకుకూడ మీరే లక్షణముగా జరిపించి మాకు సంతోషమునుగూర్చ ప్రార్థించుచున్నాను." ఇట్లు పీరు మాటాడుకొనుటలో లీనులై యుండగా కమలాకరుడు శ్యామలను చూచు టకు లోనికి వెళ్లెను. వెంటనే శ్యామల స్నేహపూర స్సరముగా "కమలాకరా! వచ్చితివా? చాలసంతో షము. నీవువస్తువో లేవో అని నేను మిగుల చాందో ళన చెందుచున్నాను. మాకు నిజమైన స్నేహతత్వ మును నీవు బోధపరచితివి. స్నేహమను నిది శాశ్వత మాత్రములచే బంధింపబడి ఎట్టి ఆపాంతరములకు లోబడక తన నిర్మలమైన పరిశుద్ధస్వభావమును మాత్రమే వ్యక్తపరచుచుండును. నేనొక్కసంగతి నీకు చెప్పెదను: నీవు దానినిఅంగీకరింతువని నమ్ముచున్నాను నీకుతగిన కన్యయు కృష్ణారావుగారి సోదరియు అగు పద్మిని న్యూలాస్టైనలు చదువుచున్నది. ఆమెను నీవు తప్పక వివాహమాడిన మనము దూరముగాక దగ్గరనే మనుపటివలె మెలసలుకొనుచుండవచ్చును. ఏమిమా టాడకున్నావు. సోదరా! నీ శరీరమువం దేమియు లేదుగదా? కంట్లనుండి నీరు కార్చుచుంటివేమి? కారణము నాకు తెలుపరాదా?

కమలా:—శ్యామలా! నా ప్రేమతత్వమునుగూర్చి నీకు తెలియునను నమ్మకముతోనే, ఇన్నిదినములుండి అనేక గాలిమేడలను నిర్మించుకొనుచూ ఉంటిని. వాటినన్నింటిని ఒక్కసారిగా నేలమట్టముచేసి నన్ను నిరాశలోనుంచితివి అని కద్దనిక కంఠముతో బల్కెను.

శ్యామల:—కమలాకరా! ఎట్టి వైచిత్ర్యములో మునిగియుంటివి? స్త్రీలహృదయమును పూర్తిగా గ్రహించనిదే పురుషులు ఇట్టి ఆశలను గల్పించుకొని తిరిగి స్త్రీలను నిట్లు నిష్కారణపరచుట భావ్యమా?

ఇన్నిదినములనుండి నన్ను చూచుచున్నను మావల్లనే మీకు ఏమియు కనిపెట్టలేకపోతిమను మాట. నీవు అన్నవనియు రామము తమ్ముడనియు నే ప్రేమించుచుంటిని. మాతండ్రిగారుకూడా ఇట్టి భ్రాంతి లోనేయుండి నే నీసంగతిని ప్రస్తావించినప్పుడు ఆశ్చర్యపడిరి. నీ విప్పటికే నిజస్థితిని గ్రహించి ధైర్యమునుపహించుగల సామర్థ్యవంతుడవని నమ్మి యున్నాను.

కమలా:—సోదరీ! నాతప్పును క్షమింపుము. నా మందబుద్ధివి దిద్దుబాటు చేసినందులకు మిగుల కృతజ్ఞుడను. ఇంతలో పద్మినీ కృష్ణారావులు తమ తల్లితోకూడ ఇచ్చటికే వచ్చిరి. అప్పుడు కృష్ణారావు కమలాకరమును చూచి చాలసంతోషించి తన చెల్లె లను పద్మిని వివాహప్రస్తావన చెచ్చెను. గాని పెద్దల అనుజ్ఞ పుచ్చుకొనుట అవసరమని నాగభూషణంగారి వద్దకు అందరూ వెడలి భంగతి సందర్భములను ఆయ నకు వివరించిరి. ఆయనయు మిగుల సంతోషముతో "నా కింతకన్న కావలసినదేది? వారి ఉద్ధయులకు అంగీకారమే గదా?" అని ప్రశ్నించెను. కమలా కర పద్మిను లిర్వురు లోలోపల నవ్వుకొనుచుండగా కృష్ణారావు శ్యామలతో "మాచితివా నీ సోదరుడు కమలాకరుడు ఏమియు నెయ్యగని వంగనాచియని నాతో మొదట చెప్పినావు. ఒక్కచూపుతోనే నాసోదరిని వెఱ్ఱిదానిచేసిరాడు. అని పల్కి అందరు పకపకనవ్వ సాగిరి. కృష్ణారావు తల్లియు తనఆల్లుని రూపసంపదకు విద్యాభివృద్ధులకు మిగుల సంతోషించి వారందరికి మంగళాశీర్వాదములను ఆశీర్వదించెను. మూహూర్త ముసకు పెద్దల సన్నిధానమున శ్యామలా కృష్ణారావుల కును, పద్మినీ కమలాకరులకును అత్యంతవైభవముతో వివాహములు జరిగెను.